# పెద్దలకు మాత్రమే



## ఎవ్వ్రెడీ

### గంటి రమాదేవి

దీక్షితులు మంచి హుషారుగావున్నాడు.

సాయంత్రం అవుతున్నకొద్దీ హుషారు ఉత్కంఠగా మారి ఇక ఆఫీసులో కాలు నిలబడడంలేదు.

విఠల్ రెడ్డి అల్లుడు విదేశాల్లో వుంటాడు. ఇండియా వచ్చేటప్పుడు మిగిలిన వాటితోపాటు స్కాట్లాండులో తయారై భూమి పొరలో కొన్ని సంవత్సరాలు మగ్గి మంచి రుచి, రంగు వచ్చిన మద్యాలు తీసుకువస్తాడు.

ఫోనుచేసి చెప్పాడు విఠల్ రెడ్డి "అల్లుడొచ్చాడు. మరి ఈ రాత్రికి వస్తారుకదూ?"

దీక్షితులు ఆనందంతో గుక్క తిప్పుకోలేక తమాయించుకుని "రెక్కలు కట్టుకువాల్తాను".

"రెడ్డిగారూ మరి కుసుమ శరశర ప్రహార జర్జారితంబైన హృదయం సంగతేమిటి?"

విఠల్ రెడ్డి బిత్తరపోయాడు "అంటే"

"మన్మథబాణాలతో చిల్లుపడ్డ మనసు"

అదా? ఆ ఏర్పాట్లు వున్నాయి' చూడండి అల్లాటప్పా సరుకువద్దు. మెరుపుచూపుల వయ్యారి యౌవన మధ్యస్థ కృశాంగి, బింబాధరి, శ్రోణీ, భారమంద గమన, పొంగిన పయోధర నమ్రమ"

"ఆపండి బాబో! మంచి నిగనిగలాడే బింబాధరినే ఏర్పాటు చేస్తున్నా. అవును బాబూ! మీ ఇంట్లో మీ ఆడోరు ఇంతకన్నా బాగుండరటకదా? ఎందుకీ బయట ఎంగిళ్ళు

దీక్షితులు ఎలక్ట్రిక్ షాక్ తిన్న వాడిలా అయిపోయాడు. రెడ్డి చెప్పింది నిజమే. మెరుపుచూపులు, శ్రోష్టి భారముతో నిండిన తటకట్టు, దానిమ్మగింజల ఎరుపుపూసిన పెదాలు, బాగా పండిన దొంక సంపంగి వన్నె, బింబాధరి మాధురి ఇంట్లో తనకోసం ఎదురుచూస్తూ వుంటుంది.

మాధురి ఒక చంద్రబింబం. మచ్చలేని నిమ్మపండువన్నె. చంద్రబింబంలో ఒకటే మచ్చ.

మాధురిలో రెండు మచ్చలు.

మా—మ అంటే ఇష్టంలేదు మా అంటే మాంసం 'మ' అంటే మద్యము.

దీక్షితులు మాధురి ఉత్తర దక్షిణ ధృవాలు.

ఆ రాత్రి దీక్షితులు తృప్తిగా దాహం తీర్చుకున్నాడు. కడుపారా ఆకలి తీర్చుకున్నాడు స్వర్గం చూసాడు.

అక్కడినుంచి బయటకు వస్తూ దీక్షితులు అనుకోలేదు. ఈ రోజు తన ఇంట్లో తనకోసం తనూహించని కలలో కూడా అనుకోని సంఘటన ఎదురు చూస్తాడని

* * *

"టక—టక—టక" తలుపు కొట్టాడు దీక్షితులు.

రెండు నిముషాలు గడిచాయి.

మళ్ళీ గట్టిగా కొట్టాడు.

మరో మూడునిముషాలు గడిచాయి. తలుపు తెరమకోలేదు

"మాధురీ" అరిచాడు ఈసారి.

తలుపు తెరచుకుంది.

చెదరిన బొట్టులో, బట్టలో, జారుతున్న కట్టుతో ఎదురుగా మాధురి.

"ఏమే ఏం చేస్తున్నావు! ఇంత సేపా?"

మాధురి అంది "క్షమించండి బుజ్జిపండు వదలలేదు"

"బుచ్చిపండా! వాడెవడు?"

ఎంత కప్పిపుచ్చుకున్నా ఆగని కంగారు గుర్తుకొచ్చిన అనుభవం, తెగించినతన, భయం తెరలుపొరలుగా వస్తూ వున్నాయి.

దీక్షితులు అనుమానంగా అడిగాడు.

"ఎవరే ఆ బుచ్చిపండు"

"వాడా నా భుజాల దగ్గరగా వస్తాడు. నాకన్నా మీకన్నా పొట్టి. అయితేనేం ఎంత బలం, నా బుజ్జిపండు, నా మన్మథ మొలక, కౌగిలిస్తే పక్క టెముకలు విరిగిపోయాయి.

దీక్షితులు అరిచాడు "డిసీజ్ ఇల్లీగల్ ఇల్లీగల్"

"తాకిన విహాస్ రీగల్ దిగిపోయినట్టుంది. ఇప్పుడు రీగల్ పాయింటు గుర్తొచ్చింది" వెటకారంగా అంది మాధురి.

"ఏదే నీ బుజ్జిపండు, మన్మథ మొలక"కోపంగా అడిగాడు.

"వాడు మీకు దొరకడు. మిమ్మల్ని చూడడు. కోడెత్రాచు

## సెంటర్ సెన్సేషన్

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఫక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**



వానపామును గుర్తించదు''

దీక్షితులుకు ఒక్కసారి నీరసం ఆవరించింది.

చటుక్కున తట్టింది దీక్షితులుకి.

కథల్లో జరుగుతుంది ఇలా.

భర్త తిరుగుబోతు, భార్య సాధ్వి. భర్త వెధవకి బుద్ధి చెప్పాలని భార్య ఓ నాటకం ఆడుతూ వుంటుంది., అలాటిదే ఇదీను

ఈ రాత్రి దాటితే ఈ కోపం పోతుంది.

ఉదయాన్నే పగటి వెలుగులో అడగాలి. అప్పుడు నిజం బయటపడుతుంది.

* * *

తొమ్మిదయింది లేచేసరికి. మాధురి మామూలుగా అన్ని పనులు చేసుకుంటూ వుంది.

దీక్షితులుకు రాత్రి జరిగింది గుర్తుకువచ్చింది.

''నీ మన్మథ మొలక, బుజ్జిపండు మళ్ళీ వస్తాడా ఈ రాత్రి'' వెటకారంగా అడిగాడు.,

''రాత్రికాదు. మధ్యాహ్నం పగటిపూట శృంగార వానలో నీరండలా బాగుంటుందన్నాడు''

దీక్షితులుకు నమ్మకం కుదరడంలేదు. మాధురి వేరేవాడితోనే అని.

ఎంత బరితెగించింది.

దీక్షితులు వెటకారంగా అన్నాడు ''మరి 'ఆ' సంగతి చెప్పలేదు''

మాధురి కళ్ళు మూసుకుంది. మధుర క్షణాల జ్ఞాపకాల భారం ఆమె కళ్ళు మూసేటట్లు వేసాయేమో!

''బుజ్జిపండు నా భుజాల వరకు వస్తాడు. నా మెడ చేతులతో లటుక్కున పట్టుకుని వేలాడతాడు

పెదాలు మ్రుదుమనేలా ముద్దు పెడతాడు. బొటనవేలి నుంచి కనుబొమ్మల వరకు తడి చేస్తాడు. మళ్ళీ పైనుంచి సగంవరకు వచ్చి ముద్దులతో''

మండిపోతూ వుంది దీక్షితులుకి.

''వచ్చి''

''నీరుకారిపోడు. ఎంతసేపయినా నిలబడతాడు. నీరుపడేంతవరకు నుయ్యి తవ్వే మేస్త్రీలా. తవ్వడంలో రాయి తగిలినా మొక్కవోని మొనగాడు. మెత్తని మన్నయితే దున్నేస్తాడు. వాడి ఊపిరి అగ్నిపర్వతపు పొగలా, వేడిగా వుంటుంది. వాడి నీరు వేడిగా, లావాలా కొండ క్రిందకి జారి సముద్రంలో కలిసినట్లు సలసల మరుగుతూ నీరు తాకిన మరుక్షణం ఆవిరిగా మారుతూ ముఖ్యంగా వాడి నోరు సిగరెట్ కంపు కొట్టదు. వాడికి బానకడుపు లేదు. కండలు పనసతొనల్లా పొట్టమీద''



ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.

"ఇక ఆపు" అరిచాడు దీక్షితులు.

కాఫీ అయినా తాగకుండా ఆఫీసుకు వెళ్లిపోయాడు దీక్షితులు.

* * *

సగం రోజు సెలవు కావాలని అప్లికేషన్ వ్రాసి, టేబుల్‌మీద పడేసి బయటకు వచ్చాడు.

ఆటోలో ఇంటివైపు బయలుదేరాడు. దూరంగా ఆటో ఆపించి ఇంటి వెనుక వైపు వెళ్ళాడు. గోడదూకి లోపల ప్రవేశించాడు.

లోపల తలుపు దగ్గరగా వేసివుంది. చప్పుడు కాకుండా పడకగది వైపు నడిచాడు.

కిటికీల తెరలు దించి వున్నాయి. మసక చీకటిగా వుంది.

మంచమీద—

రెండు ఆకారాలు

ఒకటి మాధురి—

రెండవది ఎవరు? వాడే ఆ బుజ్జిపండు.

"మాధురీ" అరిచాడు దీక్షితులు. గదంతా అతని కేక ప్రతిధ్వనించింది.

గబుక్కున లేచింది మాధురి.

లైటు వేసాడు దీక్షితులు. మాధురి దగ్గరగా వెళ్లాడు. చూడగానే గ్రహించగలడు దీక్షితులు. ఆమెవున్న శారీరక స్థితి, ఆ ఉడుకు లయగా కదులుతున్న గుండెల తీరు ఎంతో అనుభవం వుంది దీక్షితులుకి.

"ఏడీ నీ బుజ్జిపండు"

"లేడే" అంది మాధురి.

గబుక్కున తట్టింది. 'ఇటువంటి' సమయాల్లో 'అటువంటి' వాళ్లు ఎక్కడుంటారో.

గబుక్కున వంగి మంచం కింద చెయ్యిపెట్టాడు.

వెంటనే వెనక్కు లాగేసుకున్నాడు అసహ్యంగా.

"ఇంతవరకూ వచ్చిన తరువాత ఇక దాచేదేముంది బుజ్జిపండుని నేనే బయటకు రమ్మంటాను" అంది మాధురి.

మంచం కిందకు వంగి రహస్యంగా అంది "ఇకరా భయంలేదు. పెద్ద పాడిచేసే మగాడేం కాదులే"

దీక్షితులు అహంకారం పూర్తిగా తగ్గింది.

దీక్షితులు లేచాడు. ఎదురుగా నిలబడ్డ బుజ్జిపండుని చూసి అదిరిపోయాడు.

వాడు రోమన్ శిల్పంలా వున్నాడు!

# ఆంధ్రభూమి
సచిత్రవారపత్రిక

# సెంటర్ సెన్సేషన్
## కథల పోటీ

మామూలుగా రచయితలు రచయిత్రులు ఎందుకో సెంటర్ సెన్సేషన్ కథలు రాయడంపై వున్న ఇంటరెస్టు మామూలు కథలపై చూపించరు.

ఒక రచయిత్రిని అడిగితే— 'ఎక్కువమంది చదువుతారు గనక' అన్నారు. మరో రచయిత అన్నారు— 'తొందరగా పబ్లిష్ అవుతుంది గనక' అని!

ఈ ఉత్సాహాన్ని దృష్టిలో వుంచుకుని ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక 'సెంటర్ సెన్సేషన్' కథల పోటీ ఏర్పాటుచేస్తోందని చెప్పడానికి సంతోషిస్తున్నాము.

### బహుమతుల వివరాలు

- ఏవన్ సూపర్ సెన్సేషన్ కథకి రు.3000;
- సూపర్ సెన్సేషన్ కథకి రు. 2500
- సెన్సేషన్ కథకి రు. 2000
- మరో మూడు కథలకి (ఒక్కొక్కటి) రు.1000

మామూలుగా సెలెక్ట్ అయిన కథలు వారం వారం ఆంధ్రభూమిలో సెంటర్ సెన్సేషన్ కథలుగా పబ్లిష్ అవుతాయి.
పోటీ కథలు చేరవలసిన ఆఖరుతేది నవంబర్ 30

### పోటీకి నియమనిబంధనలు

- కథలు ఆరు అరఠావులకు మించరాదు. అరఠావు అంటే ఎక్సర్‌సైజు నోట్‌బుక్ సైజుకి రెట్టింపు.
- శృంగారం శృతిమించకూడదు.
- చదువుతున్నపుడు అశ్లీలతగాని, అసభ్యతగాని కన్పించకూడదు.
- కాగితానికి ఒకవైపునే పెన్‌తోగాని, బాల్‌పెన్‌తోగాని రాయాలి.
- రచనలు సొంతమైవుండాలి. అనువాదాలు, అనుసరణలు పనికిరావు.
- పోటీకి పంపే రచనమీద, కవరు మీద 'సెంటర్ సెన్సేషన్ కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి.
- ప్రచురణకు స్వీకరించని కథలు తిప్పిపంపాలంటే తగిన స్టాంపులు అంటించిన కవరు తప్పనిసరిగా జతచేయాలి.
- కథల ఎన్నిక విషయంలో తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశంలేదు.
- కథ వివర తమ సొంతమేననీ, ప్రచురణ, ప్రసారం కాలేదని హామీ వుండాలి.
- కథ బాగున్నా పై నియమనిబంధనలు పాటించకపోతే పోటీకి పరిశీలించడం జరగదు.

కథలు ఎడిటర్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36, సరోజినిదేవిరోడ్డు, సికింద్రాబాద్–500 003 అనే చిరునామాకు పంపాలి.



### తీపిమాట

"చూడు టింకూ? ఎవరేం అడిగినా తియ్యతియ్యగా మాట్లాడాలి తెలిసిందా?"
"సరే సార్'
"నీ ముద్దు పేరేంటి?"
"లడ్డు"
"మీనాన్న పేరు?"
"మైసూర్‌పాక్"
"మీ అమ్మ పేరు?"
"జిలేబి"
"మీరెక్కడ వుంటున్నారు?"
"మిఠాయి డబ్బాలో"

—సిరిసిల్లా రశీద్ శిక్షక్ (దోన్కల్)

బలంగా ఉన్నాడు!!

మగతనం మూర్తీభవించిన వాడిలా వున్నాడు!! మాధురి అడిగింది.

"మళ్ళీ రెడీనా"

"ఎవ్వరెడీ" బుజ్జిపండు నోట్లోంచి ఆ మాట జాలువారింది.

దీక్షితులు కోపం ఎగిరిపోయింది.

"సారీ! ఇతనితో పోటీ నావల్ల కాదు. నేను 'ఎవ్వరెడీ' కాదు.

మాధురి అతనికేసి కోపంగా చూసి అంది.

"మీరు తిరగకూడదని ఏ శాస్త్రంలోనూ లేదుకదూ"

"సారీ"

"నేనీ పని చెయ్యకూడదని ఏ శాస్త్రంలోనూ నిషేధంలేదు"

"అవి లేనప్పుడు ఇవీ లేవు"

"నన్ను క్షమించు"

దీక్షితులు బుజ్జిపండు నగ్నశరీరంమీద బట్ట కప్పాడు

"ఎవరు" బుజ్జిపండును చూపిస్తూ అన్నాడు.

"విఠల్ రెడ్డి కూతురు నా ఫ్రెండు. విదేశాలనుండి వస్తూ తీసుకు వచ్చింది.

"అయితే వీడు ఫారినర్"

"అవును" నవ్వుతూ అంది.

దీక్షితులు నెమ్మదిగా లేచాడు. బుజ్జిపండు చేతులు, కాళ్లు మడిచాడు. వాల్వుతీసి గాలి తీసేసాడు. మెత్తగా అయిన బుజ్జిపండుని అట్టపెట్టెలో పెట్టాడు.

"అమెరికాలో ఆడబొమ్మలున్నట్లు తెలుసుకానీ"

"అక్కడా మీలాంటి వాళ్లున్నారు కాబోలు! అందుకే బుజ్జిపండు లాంటి మొగబొమ్మల్ని. తయారు చేస్తున్నారు"

"ఇక నీకు బుజ్జిపండు అవసరం రాకుండా చూస్తాను" అంటూ ప్రేమగా.

దీక్షితులు మాధుర్ని దగ్గరకు తీసుకున్నాడు.

**వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్ ★**

### మారికో హెయిర్ అండ్ కేర్
### 1వ వారం ఫలితం

విజేతలు: 1. యు.లక్ష్మణస్వామి (మద్దికెర) 2. పెద్ది శరత్‌కుమార్ (గోదావరిఖని) 3. డి. చెన్నారెడ్డి (మహబూబ్‌నగర్) 4. ఎ. అరుణశ్రీ (రామవరం) 5. ఎస్.జబ్బార్ (బద్వేల్) 6. జి.సునంద (హైదరాబాద్) 7. జి.విజయదుర్గ (నందిగామ) 8. వారణాసి సీతాలక్ష్మి (విశాఖపట్టణం) 9. జి.విష్ణువర్ధన్‌రెడ్డి (హనమకొండ) 10. డి.విజయశర్మ (గన్నవరం) 11. ఎస్.సిద్దిక్ హుసేన్ (హిందూపూర్) 12. ఎ.ధనలక్ష్మి (ఏలూరు) 13. ఎస్.శ్రీనివాసు (విజయవాడ) 14. కె.పద్మశ్రీ కృష్ణ (వెంట్రప్రగడ) 15. టి.రవి (సంతమగులూరు) 16. ఎ.వెంకట్రావు (తణుకు) 17. బ్రిట్టా వెంకటేష్ (విజయవాడ) 18. సత్యవోలు సాయి సుబ్రహ్మణ్యం (అలమూరు మండలం) 19. కర్పూరి ఏసురత్నం (కాళ్ళ) 20. నగుమూరి విద్యాసాగర్ (ఆదిలాబాద్)

### 2వ వారం ఫలితం
### వచ్చేవారం